



ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు



పంచశీల పాఠశాలలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినులు



అల్లాపూర్ డివిజన్ గాయత్రినగర్‌లో..

ఎంగిలి పూల బతుకమ్మతో బతుకమ్మ వేడుకలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రకృతిలో సహజ సిద్ధంగా లభించే గునుగు, తంగేడి, బంతి, చామంతి పూలతో బతుకమ్మలను అలంకరించారు. కాలనీలు, కూడళ్లు, దేవాలయాల ఆవరణలో అలంకరించిన బతుకమ్మల చుట్టు తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటాడారు. చిన్నా, పెద్ద తేడా లేకుండా మహిళలు పెద్ద సంఖ్యలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. కేపీహెచ్‌బీ కాలనీలోని హిందూ ఫార్చ్యూన్ కమ్యూనిటీ హాల్‌లో భారీ ఎత్తున మహిళలు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. అర్శనపల్లి శ్రేయ వంశీ దంపతులు బంగారు బతుకమ్మను పేర్చి ఆహుతులను ఆకర్షించారు.

– కూకట్‌పల్లి జోన్ బృందం





ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలి



వాహనాలకు జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

ఆల్విన్‌కాలనీ: ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. వివేకానందనగర్ డివిజన్ పరిధిలోని వివేకానందనగర్ కాలనీలో సీవరేజ్ పైపులైన్ల వ్యర్థాల తొలగింపు, ఇంటింటా ఇంకుడు గుంత నిర్మాణం, సీవరేజ్ ఓవర్ ఫ్లో ఫ్రీ సిటీ, భూగర్భ జలాలు పెంచడమే లక్ష్యంగా డిసెంబర్ 31 వరకు 90 రోజులు ప్రత్యేక కార్యాచరణ కొనసాగనుంది. కార్యక్రమంలో భాగంగా జలమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాహనాలను కార్పొరేటర్లతో కలిసి ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌లు దొడ్ల వెంకటేష్‌గౌడ్, నార్నె శ్రీనివాసరావు, జలమండలి జీఎం ప్రభాకర్, జలమండలి డీజీఎం నాగప్రియ, మేనేజర్లు ప్రియాంక, ప్రశాంతి, ఝాన్సీ, నాయకులు సంజీవరెడ్డి, శ్రీనివాస్, అనిల్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, రాజేందర్, ఇబ్రహీం పాల్గొన్నారు.

పండుగలు సంప్రదాయాలకు ప్రతీక



కార్పొరేటర్‌కు స్వాగతం పలుకుతున్న మలయాళీలు

ఓల్డ్ బోయిన్‌పల్లి: పండుగలు మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకలని, ఓనం కూడా కేరళ రాష్ట్ర సంస్కృతికి ప్రతీక అని ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. బుధవారం మలయాళీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంఎంఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఓనం ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం ఆయనకు మలయాళీ సంప్రదాయంలో మహిళలు స్వాగతం పలికారు. 26 రకాల వంటకాలు, అరటి ఆకులతో విందు భోజనం ఏర్పాటు చేశారు.

ఉచిత వైద్య శిబిరం

కూకట్‌పల్లి: జవహర్‌లాల్ మంచ్ స్టేట్ కో ఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. బాలాజీనగర్ డివిజన్ ప్రగతినగర్ కమ్యూనిటీ హాల్‌లో పిల్లలకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో బండి రమేష్, వెంకటేశ్వరరావు, వేణు, లక్ష్మణ్, రాహుల్ సింగ్, సుశీల్ యాదవ్ పాల్గొన్నారు.

మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

మూసాపేట: ఓ ఇంటిలో మద్యం విక్రయిస్తుండగా పోలీసులు దాడి చేసి మద్యం సీసాలను, వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. మూసాపేట హబీబ్‌నగర్ సమీపంలోని శక్తినగర్‌లో వరంగల్ జిల్లాకు చెందిన గుంటూరు సుబ్బారెడ్డి (48) అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నాడు. కావేరి ట్రావెల్స్ సమీపంలో ఓ చిన్న హోటల్ నడిపిస్తున్నాడు. ఇంట్లోనే మద్యం విక్రయిస్తుండగా క్రైమ్ పెట్రోలింగ్ పోలీసులు అనుమానం వచ్చి దాడి చేయగా.. అతని నుంచి 27 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని సుబ్బారెడ్డిని అరెస్టు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మహనీయుల స్ఫూర్తితో ముందుకెళ్లాలి

ఘనంగా గాంధీజీ, లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి

విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలేసి నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, నేతలు

జాతీపిత గాంధీజీ, రెండవ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను బుధవారం నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, నేతలు ఆయా సంఘాల ఆధ్వర్యంలో కాలనీలు, బస్తీల్లోని వారి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్య పోరాటంలో వారి పోరాట పటిమను గుర్తు చేసుకున్నారు. గాంధీజీ, లాల్‌బహదూర్ శాస్త్రి అడుగుజాడల్లో నడవాలన్నారు.

– కూకట్‌పల్లి (జోన్‌బృందం)



ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలో నివాళి అర్పిస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి



హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని కృష్ణవేణి కాలనీలో గాంధీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు



భరత్‌నగర్ కాలనీలో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, సునీత మహేందర్‌రెడ్డి, బండి రమేష్, సత్యం శ్రీరంగం



కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో గాంధీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న అధికారులు



ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండలో.. నివాళి అర్పిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తదితరులు



హెచ్‌ఏఎల్ పార్కులోని గాంధీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తదితరులు



బాలానగర్ డివిజన్ రాజు కాలనీలో గాంధీ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి తదితరులు



గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలేసి నివాళి అర్పిస్తున్న తూము శ్రావణ్‌కుమార్, శ్రీనివాస్ తదితరులు



జేఎన్‌టీయూహెచ్‌లో లాల్ బహదూర్‌శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రొటెక్షన్ ఫోర్స్ నాయకులు



శ్రీశ్రీ నగర్‌లోని సీపీఐ కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న నాయకులు



గాయత్రి నగర్‌లో గాంధీ చౌక్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



కేపీహెచ్‌బీ కాలనీలో .. కార్పొరేటర్ శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ బాబూరావు

సేవా భారతి ట్రస్ట్ సేవలు అభినందనీయం



కుట్టు మిషన్లతో పాటు సర్టిఫికెట్లను ప్రదానం చేస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు

మోతీనగర్: సేవ చేయడానికి మనస్సుంటే మార్గం ఉంటుందనడానికి నిదర్శనమే సేవా భారతి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు అని బొండాడ గ్రూప్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి.రాఘవేంద్రరావు అన్నారు. బుధవారం మూసాపేట డివిజన్ మోతీనగర్ శంకరమఠం ఆవరణలో సేవా భారతి పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ 18వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సంపాదించిన దానిలో కొంతైనా సమాజాభివృద్ధి కోసం వెచ్చించాలని కోరారు. త్రీడోస్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఐఆర్ శేఖర్‌రావు మాట్లాడుతూ వయోవృద్ధులు అయినప్పటికీ యువకులతో సమానంగా 18 సంవత్సరాలుగా సేవ చేయటం గొప్ప విషయమన్నారు.

గుర్తు తెలియని మహిళా మృతదేహం లభ్యం

గొంతు నులిమి హత్య చేసినట్లు అనుమానిస్తున్న పోలీసులు

మూసాపేట: కూకట్‌పల్లిలో చెట్ల పొదల్లో గుర్తు తెలియని మహిళా మృతదేహం లభించింది. ఏసీపీ శ్రీనివాసరావు వివరాల ప్రకారం.. కేపీహెచ్‌బీ కాలనీలోని లోధా అపార్ట్‌మెంట్స్ ఎదురుగా ఉన్న ఉదాసీన్ మఠం స్థలంలో చెట్లపొదల మధ్య మృతదేహం ఉందని స్థానికులు డయల్ 100కు సమాచారం అందించారు. పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. సుమారు 30 సంవత్సరాలు వయస్సు ఉన్న మహిళను వైరు లేదా తాడుతో గొంతు నులిమి హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మెడ నుంచి ఛాతి వరకు గాయాలున్నాయని తెలిపారు. సుమారు నాలుగైదు రోజుల క్రితమే హత్య చేసి ఇక్కడ పడేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. మహిళ ఎడమ ఛాతిపై లక్కీ అనే టాటూ ఉంది. చేతిపై కూడా టాటూలు ఉన్నాయి. చేతికి రాగి, వెండి ఉంగరాలు ఉన్నాయి. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్స్ ఆధారాలు సేకరించాయి. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ తెలిపారు.

కేజీన్ దర్గా వద్ద..

మోతీనగర్: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. సీఐ సామల వెంకటరెడ్డి వివరాల ప్రకారం.. అల్లాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కేజీన్ దర్గా దగ్గర మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఉందన్న సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఆ వ్యక్తికి సుమారు 50 నుంచి 55 సంవత్సరాల వయస్సు ఉంటుందని తెలిపారు. తెలుపు రంగు షర్ట్, బ్లూ జీన్స్ వేసుకున్నాడని తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

దుస్తులు కొనేందుకు వెళ్లి వ్యక్తి మృతి

కేపీహెచ్‌బీకాలనీ: పండుగకు దుస్తులు కొనుగోలు చేసేందుకు షాపునకు వెళ్లిన ఓ వ్యక్తి స్పృహతప్పి పడిపోయి పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. ఈ ఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. నారాయణపేట జిల్లా మక్తల్ ప్రాంతానికి చెందిన కలాల్ ప్రవీణ్ కృష్ణ (37) తేజశ్రీ భార్యాభర్తలు. వీరికి ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ప్రగతి నగర్‌లోని డబుల్ బెడ్‌రూం ఇళ్ల వద్ద నివాసం ఉంటున్న ప్రవీణ్ కృష్ణ మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో దుస్తులు కొనుగోలు చేసేందుకు ప్రగతి నగర్ రోడ్డులోని షాపునకు వెళ్లాడు. అక్కడ స్పృహ తప్పి కింద పడిపోయాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మాధవరం సుదర్శన్‌రావు వర్ధంతి



మాధవరం సుదర్శన్‌రావు విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

కూకట్‌పల్లి: మూసాపేట గూడ్స్‌షెడ్ రోడ్డులో తెలంగాణ తొలి దశ ఉద్యమ కెరటం, కీర్తిశేషులు మాధవరం సుదర్శన్‌రావు వర్ధంతిని రఘునందన్‌నేత ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. సుదర్శన్‌రావు కుమారుడు అభిలాష్ రావు, ఆయన అల్లుడు సురభి నవీన్‌రావు, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ నరసింహ ముదిరాజ్, తెలంగాణ ఉద్యమ నాయకులు మాచర్ల భద్రయ్య, కపిల్‌రాజు ఎద్దుల సునీల్ రెడ్డి, హమాలి యూనియన్ సభ్యులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఆలయంలో అన్నదానం, హోమాలు



అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య సంఘం కమిటీ చైర్మన్ నేతి రాములు



అన్నదానాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ నర్సింహయాదవ్, సత్యానారాయణ

ఓల్డ్ బోయిన్‌పల్లి: అమావాస్య సందర్భంగా కనకదుర్గ ఆలయంలో బుధవారం అన్నదానం, హోమాలు నిర్వహించారు. అంజయ్యనగర్ రిటైల్ కూరగాయల మార్కెట్ చైర్మన్ చైర్మన్ మక్కాల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు కర్రె జంగయ్య, బాల్‌రాజు, బుర్రి యాదగిరితో కలిసి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి అమావాస్య రోజు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తుండటం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు అశోక్, సభ్యులు నర్సింగ్‌రావు, రమేష్, నిమ్మకాయల నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..

మూసాపేట: మూసాపేటలోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద బుధవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్ నేతి రాములు, నాయకులు ఉప్పల చంద్రశేఖర్‌గుప్తా, మంచాల శ్రీనివాస్, పూర్ణ చంద్రరావు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.



సీవరేజ్ పైపులైన్ వ్యర్థాల తొలగింపు, ఇంటింటా ఇంకుడు గుంత నిర్మాణం వాహనాలను ప్రారంభిస్తున్న కార్పొరేటర్‌లు శ్రీనివాసరావు, శిరీష బాబూరావు, జలమండలి అధికారులు

– కేపీహెచ్‌బీకాలనీ